క్లుప్తంగా

కానిస్టేబుల్‌పై కేసు నమోదు

ఐనవోలు : అన్నదమ్ములు ఇద్దరూ కానిస్టే బుళ్లే.. వేర్వేరు చోట్ల విధులు నిర్వర్తిస్తున్న వారి మధ్య భూ వివాదం తలెత్తింది. దీంతో తమ్ము డిపై అన్నయ్య ఫిర్యాదు చేయగా స్థానిక ఎస్సై కేసు నమోదు చేశారు. ఈ సంఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన అమరవాది రమేశ్, అమర వాది కుమారస్వామి అన్నదమ్ములు. వీరిద్దరూ కానిస్టేబుల్స్‌గా వేర్వేరు చోట్ల విధు లు నిర్వర్తిస్తున్నారు. గ్రామంలో వీరికున్న భూమి పంపకాలు చేసుకుని హద్దులు వేసు కుని బాటను కూడా ఏర్పాటు చేసుకున్నారు. కాగా కుమారస్వామి అప్పుడు కేటాయించిన బాట కంటే ఎక్కువ విస్తీర్ణంలో ఏర్పాటు చేసు కుని స్థలం కబ్జా చేశాడని ఆరోపిస్తూ రమేశ్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కుమారస్వామిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వస్తం శ్రీనివాస్ తెలిపారు.

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ నేడు కలెక్టరేట్ల ఎదుట నిరసన

కాళోజీ సెంటర్: ఇటీవల సుప్రీం కోర్టు అను కూలంగా ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పును నిర సిస్తూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి పిలుపు మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తం గా అన్ని కలెక్టరేట్ల ఎదుట సోమవారం నిరసన నిర్వహించనున్నట్లు మాల మహానాడు జాతీయ కార్యదర్శి బండి అశోక్ తెలిపారు. అనంతరం కలెక్టర్లకు వినతిపత్రాలు అందజే యనున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నేటి నుంచి సీపీఎం జిల్లా మహాసభలు

కాజీపేట: కాజీపేట పట్టణ శివారులోని పీఎఫ్ కార్యాలయం సమీపంలోని కనకదుర్గ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నుంచి మూడు రోజుల పాటు సీపీఎం జిల్లా మహాసభలను నిర్వహిం చనున్నట్లు మండల కమిటీ బాధ్యుడు ఓరుగం టి సాంబయ్య తెలిపారు. ఈమేరకు కాజీపేట చౌరస్తాలో ఆదివారం ఆయన మాట్లాడుతూ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు, ఆస్పత్రుల్లో పేద లకు ఉచిత వైద్య సేవలు, డబుల్ బెడ్రూం ఇళ్లు వంటి అంశాలపై మహాసభల్లో సమగ్రంగా చర్చించనున్నట్లు వివరించారు. సంటి రవి, ఎండి.అలీ, తొట్టె మల్లేశం పాల్గొన్నారు.

అప్పాజ్యోసుల సత్యనారాయణకు పురస్కారం

హన్మకొండ కల్చరల్: వరంగల్ సహృదయ సాంస్కృతిక సంస్థ, హైదరాబాద్ అనంత లక్ష్మీ కాంత శారదాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో రేవూరి లక్ష్మీకాంతరావు శతజయంతిని పురస్క రించుకుని అనంత లక్ష్మీకాంత సాహితీ పుర స్కారాన్ని ప్రదానం చేశారు. ఈమేరకు హను మకొండ వడ్డెపల్లిరోడ్డు పీఆర్‌రెడ్డి భవన్‌లో సహృదయ సంస్థ అధ్యక్షుడు గన్నమరాజు గిరిజామనోహర బాబు అధ్యక్షతన ఆదివారం జరిగిన సభలో న్యూఢిల్లీ ప్రసారభారతి రిటైర్డ్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రేవూరి అనం త పద్మనాభరావు, కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ బన్న అయిలయ్య, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ రిటైర్డ్ ప్రొఫెసర్ డీఎస్ఎన్ మూర్తి ముఖ్యఅతిథులుగా పాల్గొని జ్యోతిప్ర జ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డాక్టర్ రేవూరి అనంత పద్మనాభ రావు పురస్కార పూర్వాపరాలు వివరించి అప్పాజ్యోసుల, విష్ణుభట్ల, కందాళం ఫౌండే షన్ అధ్యక్షుడు అప్పాజ్యోసుల సత్యనారాయ ణకు అనంత లక్ష్మీకాంత సాహితీ పురస్కా రాన్ని ప్రదానం చేశారు. సంస్థ ప్రధాన కార్యద ర్శి కుందావఝల కృష్ణమూర్తి, సాహిత్య కార్యద ర్శి మల్యాల మనోహరరావు, సభ్యులు వనం లక్ష్మీకాంతరావు, తదితరులు పాల్గొన్నారు.

ఈడబ్ల్యూఎస్ అమలు చేయాలి

హసన్‌పర్తి: నీట్, ఎంబీబీఎస్ కౌన్సెలింగ్‌లో కేం ద్ర ప్రభుత్వం కల్పించిన 10శాతం ఈడబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ అమలుకు చర్యలు తీసు కోవాలని ఓసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పాడి గణపతిరెడ్డి కోరారు. ఈమేరకు సీఎం సల హాదారు వేం నరేందర్‌రెడ్డిని హైదరాబాద్‌లో ఆదివారం కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గణపతిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మెడికల్ కళాశా లల్లో రిజర్వేషన్లు అమలు చేయడం లేదని పేర్కొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

ఖిలా వరంగల్: తెలంగాణ రాష్ట్ర టింబర్ సామిల్ మర్చంట్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా కరీమాబాద్‌కు చెందిన ఊరుగొండ సతీష్ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు సకి లం రమణయ్య, కార్యదర్శి గోపికృష్ణ అధ్య క్షతన వరంగల్ శ్రీనాగేంద్రనగర్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో జిల్లా నూతన కమిటీని ఎనుకున్నారు. కార్యదర్శిగా కనకాచారి, కోశాధి కారిగా రాకేష్, ఉపాధ్యక్షుడిగా రవి తదితరులు ఎన్నికయ్యారు.

ప్రైవేట్ టీచర్లను కించపర్చడం సరికాదు

విద్యారణ్యపురి: హైదరాబాద్‌లో ఎల్‌బీ స్టేడి యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులతో నిర్వహిం చిన సభలో ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను కించపరిచే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారని టీపీటీఏ వ్యవ స్థాపక రాష్ట్ర అధ్యక్షుడు చందర్‌లాల్ నాయక్ చౌహాన్ తెలిపారు. సీఎం అలా మాట్లాడడం సరికాదని ఒక ప్రకటనలో తెలిపారు.

ఆహ్లాదం వెనుక అనారోగ్యం

- కోనోకార్పస్ మొక్కలతో పర్యావరణానికి ముప్పు
- అలర్జీ, శ్వాసకోశ వ్యాధులు వస్తాయంటున్న వైద్యులు
- తొలగించాలని స్థానికుల విజ్ఞప్తి



పరకాల-హుజూరాబాద్ ప్రధానరోడ్డు డివైడర్ మధ్యలో నాటిన కోనో కార్పస్ మొక్కలు.

నడికూడ : శంఖు రూపం (కోన్ ఆకారం)లో పచ్చ గా, అందంగా ఆకర్షణీయంగా కనిపించే కోనోకార్ప స్ మొక్కలు పర్యావరణ, ఆరోగ్య సమస్యలకు కారణం అవుతాయని వృక్ష, పలువురు వైద్యులు హెచ్చరిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ మొక్కలను పల్లెప్రకృతి వనాల్లో, గార్డెనింగ్, రోడ్డు డివైడర్ల మధ్యలో, అవెన్యూ ప్లాంటేషన్లలో నాటారు. ఆ తర్వాత కోనోకార్పస్ మొక్కలు పర్యా వరణ, ఆరోగ్య సమస్యలకు కారణం అవుతున్నా యని, కోనోపుప్పొడి రేణువులు గాలిద్వారా వ్యాపిం చడంతో అలర్జీ, శ్వాసకోశ వ్యాధులకు దారితీస్తుం దని, వాటి వేర్ల ద్వారా భూ గర్భ జలాలు క్షీణిస్తా యని వృక్ష, పర్యావరణ నిపుణులు హెచ్చరించారు. దీంతో అప్పటి ప్రభుత్వం గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హరిత వనం, నర్సరీల్లో కోనో కార్పస్ మొక్కలను పెంచవద్దని ఆదేశాలు జారీచేసింది. కాగా మండలంలోని పలు గ్రామాల్లో నాటిన మొక్కలను అధికారులు తొలగించకపోవ డంతో స్థానికులు పలుమార్లు పాలకుల, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వాటిని వెంటనే తొలగించి ఇతర మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేసినా ఎవరూ స్పందించలేదని స్థానికులు ఆగ్రహిస్తు న్నారు. ఇప్పటికైనా కోనో కార్పస్ మొక్కలను తొల గించి ప్రత్యామ్నాయంగా నీడ, పూలు, పండ్లనిచ్చే మొక్కలను నాటాలని కోరుతున్నారు. నేటి నుంచి 9 వరకు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ దనం-పచ్చదనం కార్యక్రమంలో నాటే మొక్కలను వీటి స్థానంలో నాటాలని మండలం ప్రజలు, పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి

మండలంలోని వివిధ గ్రామాల్లో నాటిన కోనో కార్పస్ మొక్కలను తొలగించి వాటి స్థానంలో దేశీవాలి మొక్కలను నాటాలి. మండల కేంద్రం లోని మోడల్ విలేజ్ పార్క్‌లో ఉన్న మొక్కలను తొలగించాలని గతంలో అధికారును కోరినా ఎలాంటి స్పందన లేదు. కోనో కార్పస్ మొక్క లను తొలగించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి.

- కోటేశ్వర్, బీజేపీ నాయకుడు, నడికూడ

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం



నాగశ్రీని సన్మానిస్తున్న నాయకులు

శాయంపేట : ప్రభుత్వ ఉద్యోగులకు బదలీలు సహ జమని మాజీ సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య అన్నారు. మండలంలోని గట్లకానిపర్తి పంచాయతీ కార్యదర్శి నాగశ్రీ బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆదివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెను సన్మానించి జ్ఞాపిక అందిం చారు. కార్యదర్శిగా నాగశ్రీ చేసిన సేవలను కొనియాడారు. ఉపసర్పంచ్ బొడకుంటి సురేశ్, మాజీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

రిటైర్డ్ హెచ్‌ఎంకు సన్మానం

విద్యారణ్యపురి: వర్ధన్నపేటలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గెజిటెడ్ హెడ్‌మాస్టర్‌గా పనిచేస్తూ ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన రాపాక సదానందంను హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో వాకర్స్, పరపతి సంఘం సభ్యులు ఆదివారం సన్మానిం చారు. కార్యక్రమంలో టీయూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దామెర భిక్షపతి, పరపతి సంఘం అధ్య క్షుడు చంద్రమోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట భిక్షపతి, ఆర్థిక కార్యదర్శి రమేష్, సహ అధ్యక్షుడు రాజిరెడ్డి, కార్యదర్శులు సంపత్, గెజిటెడ్ హెచ్‌ఎం లు కృష్ణ, రవీందర్, రఘు, సీహెచ్. రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కేరళ వరద బాధితులను ఆదుకుందాం



విరాళాలు సేకరిస్తున్న నాయకులు

ఖిలా వరంగల్: కేరళ వరద బాధితులను ఆదుకుం టామని, అందుకు ప్రజలు తమవంతు సహాయ సహకారాలు అందించాలని సీపీఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్‌మియా పిలుపు నిచ్చారు. వయనాడ్ వరద బాధితుల సహాయార్థం సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా వరంగల్ - ఖమ్మం జాతీయ రహదారి వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల సమీప కాలనీల్లో ఆదివారం విరాళాల సేక రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరళలో గతంలో ఎన్నడూలేని విధంగా ప్రకృతి బీభ త్సం సృష్టించిందని, దాంతో వందలాది మంది మృ తి చెందారని, వేలాది మంది నిరాశ్రయులయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి విపత్కార పరిస్థి తుల్లో ప్రతిఒక్కరూ స్పందించి మానవతా దృక్పథం తో ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయ విపత్తుగా ప్రకటించి బాధితులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో దండు లక్ష్మణ్, జాన్‌పాల్, సువర్ణ, సౌందర్య, జన్ను రాజు, కరుణాకర్, రమేష్‌గౌడ్, ఎడ్ల రాజు, కొమురయ్య, హేమలత, మంద శ్రీను, రాజేశ్వరి పాల్గొన్నారు.

సామాజిక సేవలో ముందుండాలి

ఖిలా వరంగల్: రోటరీ క్లబ్ ఇంటర్‌నేషనల్ అభివృ ద్ధితోపాటు సామాజిక సేవలో ముందుండాలని ప్రాంతీయ బోర్డు డైరెక్టర్లకు రోటరీ ఇంటర్ నేషనల్ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ గవర్నర్లు కొంపెల్లి ప్రభాకర్, వడ్లమాని జవహర్, సహాయ గవర్నర్ గార్లపాటి శ్రీనివాస్, తెలంగాణ ప్రాంతీయ సహాయ కార్యదర్శి తోట వైద్యనాథ్ సూచించారు. ఈమేరకు వరంగల్ రైల్వేగేట్ శాంతినగర్‌లో గార్ల పాటి శ్రీనివాస్ అధ్యక్షతన రోటరీ క్లబ్ ఇంటర్‌నేష నల్ జిల్లా 3150 ప్రాంతీయ డైరెక్టర్ల శిక్షణ శిబిరం ఆదివారం జరిగింది.

సంక్షిప్తంగా

పంటరుణాలకు దరఖాస్తు చేసుకోవాలి

ఆత్మకూరు : ఇటీవల రుణమాఫీ పొందిన రైతు లు మరల పంటరుణాలు పొందెందుకు దర ఖాస్తు చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్, సీఈఓ ఓమ్‌రెడ్డి ఆదివారం ప్రక టనలో కోరారు. పంటరుణం కావాల్సిన రైతులు ఆధార్‌కార్డు, 1బీ పహణీ జిరాక్స్, పట్టా బుక్కు జిరాక్స్, ఈసీ కాపీతో ఆత్మకూరు పీఏసీఎస్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో పూజలు

వేలేరు (ధర్మసాగర్) : మండలంలోని కేశవనగర్ శివారులో ఉన్న శ్రీ ఓషధీశ్వర మానసాదేవి సహిత నవనాగ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆల యంలో అమావాస్య సందర్భంగా ఆదివారం ఆలయ వ్యవస్థాపకుడు గంట సీతారామారావు ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అభిషేకం, 30వ రుద్రసహిత చండీయాగం నిర్వహించారు. లక్ష్మీక ళావతి, మురళీకృష్ణ భక్తులకు అన్నదానం చేశారు. సోమవారం శ్రావణమాసం ఆశ్లేష నక్షత్రాన్ని పుర స్కరించుకుని గ్రహదోషాలు, సర్పదోష నివార ణకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ పవన్‌కుమార్‌శర్మ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఈ సం దర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అమ్మవారి ఆశీర్వాదం పొందాలని సూచించారు.

రేణుకా ఎల్లమ్మ గౌడ యూత్‌కమిటీ ఎన్నిక



కమలాపూర్ : మండలంలోని శనిగరంలో రేణుకా ఎల్లమ్మ గౌడ యూత్‌కమిటీని ఆదివారం ఎన్నుకు న్నారు. అధ్యక్షుడిగా మార్క అరవింద్‌గౌడ్, ఉపా ధ్యక్షుడిగా మచ్చిక శ్రీకాంత్, ప్రధానకార్యదర్శిగా మండ యాలాలు, ఉప ప్రధానకార్యదర్శిగా గట్టు శ్రీధర్, సహాయ కార్యదర్శిగా బండి క్రాంతి, కోశా ధికారిగా పూజారి రమేశ్, గౌరవ అధ్యక్షుడిగా తడక శ్రీకాంత్, పంజాల రాజు, నాగపురి కోటి ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా దూలం శ్రీధర్, తడక శ్రీకోటి, గోపగాని కృష్ణకాంత్, బత్తిని రాజు, దూలం అనిల్, తాళ్లపల్లి రాకేశ్, పొన్నం సందీప్ దేశిని కల్యాణ్, నాగపురి సతీశ్, మండ రజనీకాంత్ ఎన్నికయ్యారు.

విద్యుత్ స్తంభాల పునరుద్ధరణ

శాయంపేట : మండల కేంద్రంలో చేపట్టిన రోడ్డు విస్తరణలో భాగంగా తొలగించిన విద్యుత్ స్తం భాలను విద్యుత్‌శాఖ సిబ్బంది ఆదివారం పునరు ద్ధరించారు. కొత్త స్తంభాలను పునరుద్ధరించడం తో స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో లైన్‌మెన్ సంతోశ్, జేఎల్‌ఎం విష్ణు, విద్యుత్ సిబ్బంది అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ



ఎల్కతుర్తి : భీమదేవరపల్లి మండలం కొప్పూర్ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకుడు రేణి కుంట్ల భిక్షపతి సోదరుడు శ్రీనివాస్ ఇటీవల మృ తిచెందాడు. దీంతో హనుమాండ్ల సోదరులు హనుమాండ్ల ప్రసాద్‌రెడ్డి, హనుమాండ్ల నాగేంద ర్‌రెడ్డి, కొత్త సదాశివరెడ్డి ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని చిత్రప టానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ మేరకు రూ.1000 నగదుతో పాటు 50కిలోల బియ్యం అందజేశారు.

స్పోర్ట్స్ పాఠశాలకు ఎంపిక



నడికూడ : మండలంలోని చర్ల పల్లి ప్రాథమిక పాఠశాలకు చెం దిన నాల్గోతరగతి విద్యార్థి గూడూరు అయాన్‌కుమార్ గత నెలలో జరిగిన స్పోర్ట్స్ ఈవెం ట్స్‌లో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ పాఠశాలకు ఎంపికైనట్లు ప్రధా నోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయాన్‌కుమార్‌ను పలువురు అభి నందించి పలు సూచనలు చేశారు.

రెడ్‌క్రాస్ కార్యాలయంలో రక్తదాన శిబిరం



హన్మకొండ అర్బన్: స్నేహితుల దినోత్సవం సంద ర్భంగా నగరంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయంలో ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో రక్తదానం శిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తలసేమియా బాధితుల కోసం పలువురు అసోసియేషన్ సభ్యులు రక్తదానం చేశారు. అనంతరం హనుమకొండ రెడ్ క్రాస్ పాల కవర్గ సభ్యుడు పుల్లూరు వేణుగోపాల్ మాట్లా డుతూ రక్తదాతలను అభినందించారు. వారికి సర్టిఫికెట్లను అందజేశారు. రక్తదానం చేసిన వారిలో ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు సుదర్శన్, అబ్దుల్, గఫర్, రాజేష్, రవీందర్ పాల్గొన్నారు.

శ్వేతార్కలో ఆషాఢమాస ఉత్సవాలు

కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగ ణపతి దివ్యక్షేత్రం ఆవరణలో మూడు రోజులుగా త్రయాన్నిక దీక్షతో నిర్వహిస్తున్న అఖండ లలితా పారాయణం, పూర్ణాహుతితో మానస చండీహోమ పూజలు ఆదివారం ముగిశాయి. ఆషాఢ మాసం చివరి ఆదివారం, అమావాస్యను పురస్కరించుకుని ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులు అయిన వోలు రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శ్వేతార్కుడికి లక్ష గరికల తో అభిషేకం జరిపించారు. పూజలో ఆలయ వ్యవ స్థాపక అధ్యక్షులు వెంకటేశ్వర్లు శర్మ, సాయికృష్ణ శర్మ, రవి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో చౌడేశ్వరి అమ్మవారి జయంతి

హసన్‌పర్తి: చౌడేశ్వరీ అమ్మవారి జయంతి వేడుకలు హసన్‌పర్తిలోని దేవాంగుల కుల ఆధ్వర్యంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సంద ర్భంగా అమ్మవారిని కూరగాయలతో అలంకరిం చారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

బీసీ కులగణన వెంటనే చేపట్టాలి



నినాదాలు చేస్తున్న సభ్యులు

కమలాపూర్ : బీసీ కులగణనను వెంటనే చేప ట్టాలని బీసీ కులగణన సాధన సమితి అధ్యక్షుడు గాలీబు అమరేందర్ డిమాండ్ చేశారు. మండలం లోని గూడూరులో ఆదివారం బీసీ కులగణన సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావే శంలో ఆయన మాట్లాడారు. బీసీ కులగణన చేప ట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిం చాలని అన్నారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ కులగణన చేయని పక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కుర్మ భద్రయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రైతు సమన్వయ సమితి కార్యదర్శి రాజన్న, భారత్ బచావో అధ్యక్షుడు సదన్న, యూత్ అధ్యక్షుడు గాలీబు పృతిన్, పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సీపీఎం పోరాటం

ఐనవోలు : ప్రధానంగా భావించే ఐదు సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్‌తో త్వరలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేసేందుకు సీపీఎం శ్రేణు లకు మూడురోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వ హిస్తున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి కాడ బోయిన లింగయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుంచి 7వ తేదీ వరకు జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను కాజీపేటలోని పీఎఫ్ ఆఫీస్ సమీపంలో గల కనకదుర్గ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధా నాలను వివరించేందుకు ఈ క్లాసులు నిర్వహిస్తు న్నట్లు పేర్కొన్నారు. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం పెట్టుబడి దారులకు, కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే విధం గా పాలన కొనసాగిస్తుందని, మతతత్వం విధా నాలను తీవ్రతరం చేస్తూ మత ఉన్మాదాన్ని రెచ్చ గొడుతోందని విమర్శించారు. ఈ క్లాసులకు సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు, అబ్బాస్‌తో పాటు పలువురు రాష్ట్ర నాయకులు హాజరవుతారని వెల్లడించారు. ఈ శిక్షణ తరగతులకు అందరూ హాజరు కావాలని కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కమలాపూర్ : మండల కేంద్రంలోని అభ్యుదయ (వివేకవర్ధిని) పాఠశాలలో పదో తరగతి చదువు కున్న 2009-10 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థు లు స్థానిక ఉమామహేశ్వర గార్డెన్స్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిం చారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ పూర్వ విద్యార్థు లంతా 14 ఏళ్ల తర్వాత ఒకేచోట కలుసుకుని తమ చిన్ననాటి మధుర స్మృతులు నెమరువేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రోజంతా ఆటపా టలతో ఉల్లాసంగా గడిపారు. అనంతరం భోజనాలు చేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి గురువులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులను గురువులు ఆశీర్వదించారు. వివేకవర్ధిని పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

72 యూనిట్లు.. బిల్లు రూ.2,002

- విద్యుత్ బిల్లుల్లో గందరగోళం



బిల్లులను చూపుతున్న నరేశ్

ఐనవోలు : విద్యుత్‌శాఖ అధికారుల తప్పిదమో.. లేక మీటర్‌లో తలెత్తిన సమస్యో గాని ఓ విద్యుత్ వినియోగదాడికి కరెంట్ బిల్లు దిమ్మదిగే షాక్ ఇచ్చింది. మండలం లోని కొండపర్తి గ్రామానికి చెందిన బాధితుడు మేరుగు సురేశ్ ఆదివారం తన గోడును విలేకరులకు బెలుబుచ్చాడు. తనకు యూఎస్‌సీ నంబర్ 1617201 గల విద్యుత్ మీటర్ ఉందని తెలిపారు. జూన్ 8 నుంచి జూలై 6 వరకు బిల్లు తీశారని, 304 యూనిట్ల విద్యుత్ వినియోగించి నట్లు రాగా రూ.1,999 బిల్లు వచ్చిందన్నారు. అన్ని యూనిట్ల విద్యుత్ వినియోగించలేదని విద్యుత్ అధికారులకు తెలుపగా మీటర్ స్టక్ అయిందని, గత నెల యావరేజ్‌ను బట్టి బిల్లు నిర్ధారణ జరిగిం దని, రూ.1,999 కట్టాల్సిందేనని చెప్పి నట్లు పేర్కొన్నాడు. తర్వాత విద్యుత్ అధికారులు కొత్త మీటర్‌ను బిగిం చారని తెలిపాడు. అయితే జూలై 6 నుంచి ఆగస్టు 4 వరకు ఆదివారం బిల్ తీయగా ఆ మీటర్ రీడింగ్ కేవలం 72 యూనిట్లు వాడినట్లుగా చూపిస్తుంద న్నారు. అయినప్పటికీ మళ్లీ బిల్లు మాత్రం యావరేజ్ 304 యూనిట్లకు రూ. 2,002 వేశారని వాపోయాడు. మళ్లీ అధికారులకు తెలుపగా బిల్లు కట్టాల్సిందేనని దబాయించారని తెల పాడు. ఈ విషయంపై విద్యుత్ ఏఈ పద్మను వివర ణ కోరగా వినియోగదారుడు సమస్యను తన దృ ష్టికి తీసుకుచ్చారని, సమస్యను పరిశీలించి పరిష్క రిస్తానని చెప్పారు.

పేదవారికి సేవ చేయాలి



కేక్ కట్ చేస్తున్న బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు

హన్మకొండ: స్నేహితులు ఆర్థికంగా ఎదిగి పేద వారికి చేయూనందించాలని బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండే షన్ వ్యవస్థాపకుడు పులి దేవేందర్ సూచించారు. హనుమకొండ ఎన్జీవోస్ కాలనీలో బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవాన్ని ఆదివారం జరుపుకొన్నారు. స్నేహితులతో కలిసి దేవేందర్ కేక్ కట్ చేసి అనంతరం మాట్లాడారు. తమ కష్టసుఖాలను కేవలం మిత్రులతోనే పంచు కుంటామని చెప్పారు. అలాంటి మిత్రుల ఆలోచన లతోనే బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ స్థాపించినట్లు వివ రించారు. ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమా లు చేపడుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో గం ధమాల ప్రవీణ్ కుమార్, కొయ్యడ లక్ష్మణ్, గర్రెపల్లి శ్రీనివాస్, డోలి రాజ్‌కుమార్, మామిడాల అనిల్ కుమార్, పెంచాల అశోక్, జన్ను రాజమౌళి, తోట రమేష్, గుండబోయిన నవీన్, మామిండ్ల ఆంజనే యులు, ఆలువాల యాకయ్య, సంపత్ లావణ్య, సుమలత, తదితరులు పాల్గొన్నారు.

10, 11వ తేదీల్లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సమావేశాలు

ఖిలా వరంగల్: వరంగల్ జిల్లా కేంద్రంలో ఈనెల 10, 11వ తేదీల్లో జరగనున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సమావేశాలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్.మూర్తి పిలుపు నిచ్చారు. ఈమేరకు వరంగల్ కరీమాబాద్‌లో సీపీ ఎం కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ అధ్యక్షతన ఆదివారం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మూర్తి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారం గాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశాయని, బడ్జెట్‌లో విద్యా రంగానికి తక్కువ నిధులు కేటాయించాయని విమ ర్శించారు. విద్యావ్యవస్థను కార్పొరేట్, ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పే విధానాలను అవలంబిస్తున్నా యని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాల లు, యూనివర్సిటీల్లో కనీస సౌకర్యాలు కరువయ్యా యని వాపోయారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్, రాకేష్, వినోద్‌కుమార్, మహేష్, సమీర్, తరుణ్ పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలి

హసన్‌పర్తి: స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం లోని ధర్మసాగర్ నుంచి హసన్‌పర్తి మండలం మడిపల్లి వరకు రోడ్డు నిర్మాణం కోసం నిధు లు మంజూరు చేయా లని మాజీ సర్పంచ్ చిర్ర సుమలత కోరారు. ఈమేరకు ఎమ్మెల్యే కడియం శ్రీహ రికి ఆదివారం వినతి పత్రం అందించారు.